RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 37 | శనివారం 1 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 37 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 SATURDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

ఏపీ వ్యవసాయ బడ్జెట్... హైలైట్స్

అమరావతి: ఏపీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్స రానికి గాను రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించామని తెలిపారు. వరిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా పరిగణిస్తున్నామని,

3వ పేజీలో

బాబు సూపర్ సిక్స్ హామీలకు బడ్జెట్‌లో పెద్దపీట

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ లో కూటమి సర్కారు సంక్షేమానికి పెద్దపీట వేసింది. సూపర్ సిక్స్ హామీలు, అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించింది. ఈ కారణంగా వార్షిక బడ్జెట్ తొలిసారి రూ.3 లక్షల కోట్లు దాటిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీని నిలబెట్టుకునేందుకు బడ్జెట్ లో రూ.6300 కోట్లు కేటాయించారు. ఇక, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా సాయపడేందుకు ఉద్దేశించిన తల్లికి వందనం పథకం కోసం బడ్జెట్ లో రూ.9,407 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదనలు చేశారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రభుత్వం సాయం అందించనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే ఈ పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాలలో ఏటా రూ.15 వేలు ప్రభుత్వం జమచేయనుంది. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా సదుపాయం కల్పించేందుకు మంత్రి పయ్యావుల కేశవ్ ఈ బడ్జెట్ లో కేటాయింపులు జరిపారు. ప్రతీ కుటుంబానికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ.25 లక్షల బీమా సదుపాయం వర్తింపజేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు బడ్జెట్ లో కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మరమగ్గాలపై ఆధారపడే చేనేత కుటుంబాలకు 500 యూనిట్లు, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించేందుకు దీపం 2.0 పథకం కింద నిధుల కేటాయింపు జరిపామని మంత్రి పయ్యావుల కేశవ్ సభలో పేర్కొన్నారు.

జగన్ చేతికి కూటమి 'బడ్జెట్' బ్రహ్మాస్త్రం..!

అమరావతి: ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. తొలి సారి మూడు లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ రూపకల్పన చేసారు. తాము ప్రాధాన్యత అంశాలు గా భావిస్తున్న వాటికి అధిక కేటాయింపులు చేసారు. ఆదాయం - అప్పుల అంశంలోనూ బడ్జెట్ లో చూపించిన గణాంకాలు చర్చగా మారుతున్నాయి. ఇదే సమయంలో సూపర్ సిక్స్ హామీల కోసం చేసిన కేటాయింపుల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక.. ఇప్పుడు ఈ బడ్జెట్ మాజీ సీఎం జగన్ కు కొత్త అస్త్రంగా మారనుందా. జగన్ ఏ అంశం పై నిలదీసే ఛాన్స్ ఉంది...

3వ పేజీలో

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్...

మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!

అమరావతి: రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు...

3వ పేజీలో

ఆ విషయం తొలి బడ్జెట్ తోనే నిరూపించుకున్నారు: ఏపీ బడ్జెట్ పై షర్మిల స్పందన

అమరావతి: సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేడు రూ.3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్ తోనే నిరూపితమైందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్ అని విమర్శించారు."కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం-కేటాయింపులు శూన్యం... అంతా అంకెల గారడీ-అభూత కల్పన... దశ దిశ లేని పస లేని బడ్జెట్ ఇది... రాష్ట్రం గుల్ల-బడ్జెట్ అంతా డొల్ల... ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు... సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు" అంటూ షర్మిల ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ లో విజన్ లేదు, విజ్డమ్ లేదు... అంతా ఇంద్రజాలమే... మిషన్ లేదు మీనింగ్ లేదు... కేవలం మహేంద్ర జాలమే అంటూ విమర్శించారు. "అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు వస్తుంది? రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి రూ.11 వేల కోట్ల నిధులు కావాల్సి ఉంటే... కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులు ఎదురు చూసేలా చేయడం అన్యాయం కాదా? గిట్టుబాటు ధర కోసం రైతులు అల్లాడుతుంటే ధరల స్థిరీకరణ కోసం రూ.300 కోట్లు ముష్టి వేయడం ద్రోహమే అవుతుంది. తల్లికి వందనం పథకంలోనూ కోత పెట్టారు. రాష్ట్రంలోని 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్లు కావాల్సి ఉంటే... బడ్జెట్ లో రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని బట్టి లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను భారీగా తగ్గించినట్టే కదా! దీపం-2 పథకానికి ఏడాదికి రూ.4,500 కోట్లు అవసరమైతే బడ్జెట్ లో రూ.2.601 కోట్లు కేటాయించారు. లబ్ధిదారుల సంఖ్య 1.5 కోట్లు అయితే, సగం నిధులే కేటాయించి ఎంతమేర లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టదలచుకున్నారు? ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టారు కానీ, రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి మనసు రాలేదు. మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకు రూ.1500 ఇస్తామన్నారు... ఇప్పుడా పథకాన్ని మాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి డ్వాక్రా మహిళ లను మోసం చేశారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు, జాబ్ కాలెండర్ ఊసే లేదు. బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయిం చకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్ర రాజధానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని భావించడం మీ అవివేకానికి నిదర్శనం. ప్రజలను మోసం చేసి... ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసిపూసి మారేడు కాయ చేశారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

రాబోయే వేసవి కాలంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. శుక్రవారం సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కొరకు భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...మంచి ప్రవర్తనతో పెన్షన్ దారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5-30 వరకూ చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని,పెన్షన్ దారుల కు ఐ వి ఆర్ ఎస్ సందేశం వినిపించాలని ఆదేశించారు. వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలి అని ఆదేశించారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వము అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఎం.ఎస్.ఎం.ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని, సోలార్ విద్యుత్ సంస్థలకు అవసరమైన భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో సిబ్బంది అవకతవకలకు పాల్పడకూడదని ఆయన అన్నారు. పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని తెలిపారు. పించన్ దారుల నుండి ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా అభిప్రాయం సేకరణ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. బాపట్ల జిల్లాలో సమ్మర్ స్టోరేజీలు వాటి పరిస్థితిపై కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆరా తీశారు. మార్చి 15 లోపు అన్ని సమ్మర్ స్టోరేజ్ లను నీటితో నింపి నివేదిక ఇవ్వాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా లో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు. జిల్లాలోని నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు ఎన్ని కావాలి? ఎంత కాలం కావాలో చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఇంటి వద్ద పని విషయంలో సర్వేపై కలెక్టర్ డిఎల్డిఓ తో ఆరా తీశారు. సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇసుక బుకింగ్,దీపం పథకం-11, అన్నా క్యాంటీన్, ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం లపై ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సరిచూసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలోని 6 నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాలలో ఒక్కొక్క ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు 50 నుండి 100 ఎకరాల స్థలం ఉండాలన్నారు. డెల్టా ప్రాంతమైనటువంటి వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలలో సుమారు 10 నుండి 15 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ భూమి అందుబాటులో లేనప్పుడు ప్రైవేటు భూములనైన సేకరించాలని ఆయన సూచించారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పీఎం కుసుమ కింద సోలార్ పవర్ ప్లాంటేషన్ కొరకు సేకరించిన 28 ఎకరాలకు ఆర్డర్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీ సీపీడీసీఎల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ , బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,సిపిఓ శ్రీనివాసరావు,ఎస్సీ ఆర్ డబ్లు ఎస్ అనంతరాజు, గనుల శాఖ అధికారి రాజేష్, పిడి డిఆర్డిఏ పద్మ, పౌరసరఫరాల అధికారి విలియమ్స్, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎల్డివో విజయలక్ష్మి, , జిల్లా పరిశ్రమల అధికారి,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50వేల 965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుందన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో 1,430 పాఠశాలలు ఉండగా 18 అంశాలలో పరిమితులను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయ కల్పనలో అన్ని పాఠశాలకు 5 స్టార్ ర్యాంకింగ్ ఉండాలన్నారు. నాలుగు స్టార్ ల ర్యాంకింగ్ పొందిన పాఠశాలలు జిల్లాలో 150 ఉన్నాయన్నారు. మిగిలినవి ఆ స్థాయిలోకి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు. మాతృ మరణాల నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2024 సంవత్సరంలో 43.14% మాతృ మరణాలు జిల్లాలో నమోదు కాగా, శిశు మరణాలు 4.31 శాతం నమోదు అయ్యాయన్నారు. మాతృ, శిశు మరణాల నివారణపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కాగానే తక్షణమే ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే వైద్యశాలల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. కుష్టు వ్యాధి సర్వేలో 14.55 లక్షల మందిని పరిశీలించగా 12 కేసులు నమోదయాయ్యన్నారు. వారికి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్ సి డి సి సర్వే వేగంగా చేయాలన్నారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడమే

ప్రామాణికమని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తొలి బడ్జెట్ జన రంజకంగా ఉంది: వేగేశన

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా శజలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు.బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు,అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల జిల్లా కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన హర్షణీయ మని అన్నారు.ఉద్యాన పంటలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని చెప్పారు.సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నరేంద్ర వర్మ అన్నారు.బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని నరేంద్ర వర్మ తెలిపారు.ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రులకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు.

అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం: అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందుతున్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మువ్వ సాయిబాబా 1993వ సంవత్సరంలో ఆఫీస్ సబార్డినేట్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఒంగోలు పిటిసి నందు, ఒంగోలు డిపిఓ నందు విధులు నిర్వహించారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ నందు విధులు నిర్వహిస్తూ ఈరోజు పదవి విరమణ పొందినారు. బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి 1991లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. హైదరాబాద్ ఫస్ట్ బెటాలియన్ లో విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఒంగోలు లోనే ఏఆర్ విభాగానికి బదిలీ అయినారు. బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం బాపట్ల ఏఆర్ విభాగమునకు కేటాయించబడినాడు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ స్థాయిలో ఈరోజు పదవీ విరమణ పొందినారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

18 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాల బాలికలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు ... కలెక్టర్ జె.వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: బాపట్ల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్య మరియు కౌమర కార్మిక వ్యవస్థ చట్టం 2016 ప్రకారం 18 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాల బాలికలు ఎవరూ కూడా పని ప్రదేశాలలో ఉండకూడదని, అలా ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారిపై బాల కార్మిక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డి.వి శివప్రసాద్, బాపట్ల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీమతి సాయి జ్యోతి,సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్ పాల్గొన్నారు

గ్రామాల్లో రైతులందరికీ రీ-సర్వే జరిగే విషయాన్ని పూర్తి స్థాయిలో తెలియ జేయాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 28: జిల్లాలో భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశారు. శుక్రవారం పర్చూరు మండలం రమణాయ పాలెంలో భూములరీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే కార్యక్రమాలు పారదర్శ%శీ%గా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాల్లో భూములకు సంబంధించి రీ సర్వే చేపట్టే ముందు రైతులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో రైతులందరికీ రీ సర్వే జరిగే విషయాన్ని పూర్తి స్థాయిలో తెలియ జేయాలన్నారు. రీసర్వే విషయ%శీ% గురించి రైతులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజే యాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా రీ సర్వే గురించి తెలియ జేయా లన్నారు.రమణాయపాలెం గ్రామంలో రీ సర్వే పనులు మార్చి 13 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచనలు జారీ చేశారు. రమణాయ పాలెం గ్రామంలో 5వేల120మంది రైతులు ఉన్నారని వారికి సంబంధించి 6వేల227 ఎకరాలు భూములు రీ సర్వే చేయడం జరుగు తుందని ఆయన తెలియజేశారు. బాపట్ల- పర్చూరు ఆర్%ఆ% బి రహదారిలో 13వ కిలోమీటర్ వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియ జేశారు. రమణా యపాలెం గ్రామంలో పొగాకు రైతులు తాము పండించిన పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లేదని పొగా కొనుగోలు చేయడానికి ఎవరు కూడా

ముందుకు రావడంలేదని గత సంవత్సరం 12వేల రూపాయలుధర ఉంటే ఈ సంవత్సరం 4 వేల రూపాయలు మాత్రమే ధర పలుకుతు%శీ%దనని పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఐటిసి ప్రతినిధులతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేయడానికి తీసుకుంటామని ఆయన తెలియజే శారు. అలాగే రమణాయపాలెం గ్రామంలో రైతులకు రుణాలు ఇవ్వడంలో ఏపీజీబి బ్యాంక్ నిర్లక్ష్యం వస్తుందని సేవలు కూడా సక్రంగా లేవని జాతీయ బ్యాంకును రమణాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్: ఏలూరి సాంబశివరావు

- పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత
- వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు

రాయల్ జర్నలిజం(పర్చూరు) పిబ్రవరి 28: సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది.గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్ రూపొందించారని పేర్కొన్నారు. పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని ఈ బడ్జెట్ తో రాష్ట్రం సస్యశ్యామలంమవుతు ందన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో గేమ్‌ఛేంజర్ అవుతుందన్నారు. వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉంది. సూపర్‌సిక్స్ హామీల అమలుకు

తగిన కేటాయింపులు జరిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియచేస్తుంది. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాము. గ్రామీణాభి వృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటుంది . జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. రాష్ట్ర బడ్జెట్లో గుంటూరు ఛానల్ కు నిధులు కేటాయింపు పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ కోసం టిడిపి ప్రభుత్వం 2014 - 19 మధ్యలోనే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి పనులను పూర్తిగా నిలిపివేసింది. మళ్లీ తాజాగా కూటమి ప్రభుత్వం నూతనంగా డి పి ఆర్ లు తయారు చేయించి, నిధులు కేటాయింపులు చేసింది. రాష్ట్రంలో అధికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ గుంటూరు ఛానల్ రూ. 100 కోట్ల భూ సేకరణకు, విస్తరణకు రూ. 300 కోట్ల రూపాయ లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేటాయించారు. ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్, నారా లోకేష్ నిమ్మల రామానాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియం చేసుకోవాలి

భీమవరం(రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 28 : జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటి నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి వలన పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు మరియు కాలి గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం ఘనంగా తగ్గిపోవడం - రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశు

వులు చనిపోవడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించడం వలన పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వత నివారణ, మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టడం, దూడల్లో మరణాలు తగ్గించి, ఆరోగ్యంగా ఎదగడానికి ప్రయోజనాలు కలుగుతా యన్నారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పసువుకు తప్పనిసరిగా నాలుకంటూ వ్యాధి నివారణ టీకాను ఇప్పించాలన్నారు.బ్రూసెల్లోసిస్ వ్యాధి వలన పశు వులకు జ్వరం, బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భస్రావం, గర్భస్రావ మట్టు, మాయ వేయకపోవడం, చూడి నిలవకపోవడం, మగ పశు వులలో వృషణాల వాపులు, కీళ్లవాపు, వంధత్వం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పశువుల గర్భస్రావాలు, మాయ మరియు పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన పశువుల నుండి మనుషులకు సోకుతుందన్నారు. బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ మరియు నియంత్రణకు పశుసంవర్థక శాఖ అన్ని పశువైద్యశాలలో లేదా పశుపోషకుని ఇంటి వద్దనే సంవత్సరానికి మూడు విడతలుగా ఉచితంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయటం జరుగుతుందన్నారు. 4 - 8 నెలల వయస్సు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. పాలను ఎల్లప్పుడూ బాగా మరిగించి వినియోగించు కోవాలన్నారు. వ్యాధిగ్రస్థ పశువు మిగిల్చిన మేత, గర్భస్రావ మట్టు, మాయ, పిండాలను గొయ్యి తీసి పూడ్చిపెట్టాలని తెలిపారు.గోడ ప్రతి ఆవిష్కరణలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, డిడి జవ్వారు హుస్సేన్, సహాయ సంచాలకులు గేదెల సత్యనారాయణ పాల్గొన్నారు.

సామాన్యునికి వైద్యరంగంలో మరింతగా ఉపయోగపడే పరిశోధనలు రావాలి

భీమవరం(రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 28 : సామాన్యునికి ఉపయోగపడే విధంగా వైద్యరంగంలో మరిన్ని పరిశోధనలు రావలసిన ఆవశ్యకత ఉందని అందుకు యువ ఇంజనీర్లు మరింతగా కృషి చేయాలని వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ కి చెందిన నానో టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ఎస్ దుబె అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించారు. ఇంజనీరింగ్ ఫిజిక్స్ హెడ్ డాక్టర్ ఎం సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్. దుబె మాట్లాడుతూ చరిత్ర ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్తలు ఏటువంటి టెక్నాలజీ లేని రోజుల్లో అప్పటి శాస్త్రవేత్తలు అనేక వ్యాధులకు మందులు కనిపెట్టి శస్త్ర చికిత్సలకు పరికరాలు సైతం తయారుచేసి వైద్య సేవలు అందించారని వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ పరిశోధనలు ఫలితంగా ఎన్నో దీర్ఘవ్యాధులను గుర్తించి వైద్య సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రంగంలో నానో టెక్నాలజీ పరిశోధనల వలన సామాన్యుడికి తక్కువ ఖర్చుతో చిన్న సైజు ప్రోడక్ట్ తో మందులు మార్కెట్లోకి వచ్చే విధంగా మరిన్ని పరిశోధనలు రావాలని ఆయన సూచన చేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగములో పరిశోధకుల ఆలోచనలు పరిశోధనలు సొసైటీకి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. అందుకు విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా అధ్యాపకులు కూడా వారికి నిర్దేశం చేయాలని ఆయన పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజులు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వచ్చిన తర్వాత వైద్య రంగంలో ఎన్నో వ్యాధులను, త్వరితగతిన గుర్తించగలు గుతున్నారని, నూతన విద్యా విధానంలో కూడా మల్టీ డిస్పేనరీ పరిశోధనలు రావాలని విద్యార్థులకు నొక్కి చెప్పారు. ఇంజనీరింగ్ ఫిజిక్స్ హెడ్ డాక్టర్ ఎం సోమేశ్వరరావు మాట్లాడుతూ సర్ సివి రామన్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తలు వాళ్ళ పరిశోధనా రంగంలో చేసిన కృషిని ప్రతి విద్యార్థి ఒక్కసారి మన నం చేసుకోవాలని ఆయన సూచిం చారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పరిశోధనలు చేయాలన్నా రు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇంజనీరి ంగ్ ఫిజిక్స్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ ంలో నానో టెక్నాలజీ పరిశోధనా రంగంలో నిపుణులు డాక్టర్ ఆర్ఎస్ దుబేను ఘనంగా సత్కరించారు.

రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం

రాయల్ జర్నలిజం కుప్పం (ఫిబ్రవరి 28) : కుప్పం నియోజకవర్గం చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో రైతుల గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం జరిగింది. రైతులు అధిక సంఖ్యలో గుర్తింపు కార్డు నమోదు

చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడు రైతులకు అండగా ఉండి రైతులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కునత్తం మణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ, రైతులు పాల్గొన్నారు.

ఏపీ వ్యవసాయ బడ్జెట్... హైలైట్స్

(మొదటి పేజీ తరువాయి)



ఆ పంటలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో వృద్ధి రేటు 22.86 శాతంగా నమోదయి ందని తెలి పారు. రాయితీపై విత్తన పంపిణీ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 120 కోట్ల విత్తన రాయితీలను తమ ప్రభుత్వంలో చెల్లించామని చెప్పారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అచ్చెన్న చెప్పారు. ఎరువుల నిర్వహణకు రూ. 40 కోట్లు కేటాయించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ. 61 కోట్లు... వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ. 139 కోట్లు కేటాయించామని చెప్పారు. డ్రోన్ల రాయితీకి రూ. 80 కోట్లు కేటాయించామని అచ్చెన్నాయుడు తెలిపారు. 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. విత్తన రాయితీకి రూ. 240 కోట్లు... వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 219 కోట్లు... అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ. 9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ. 1,023 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. ఉద్యానవన శాఖకు రూ. 930 కోట్లు, సహకార శాఖకు రూ. 239 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ. 300 కోట్లు, పట్టు పరిశ్రమ అభివృద్ధికి రూ. 92 కోట్లు, 2 లక్షల టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు రూ. 40 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ. 1,112 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ. 12,773 కోట్లు, మత్స్యరంగం అభివృద్ధికి రూ. 540 కోట్లు, ఎన్టీఆర్ జలసిరి కోసం రూ. 50 కోట్లను కేటాయించినట్టు తెలిపారు.

జగన్ చేతికి కూటమి 'బడ్జెట్' బ్రహ్మాస్త్రం..!

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్ కేటాయింపులు : కూటమి ప్రభుత్వం తొలి సారి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఇందులో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విద్య, మనవ వనరులు, పంచాయితీ రాజ్ శాఖలకు పెద్ద మొత్తంలో నిధులు ప్రతిపాదించారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నా.. హామీలు అమలు చేయటం లేదనే విమర్శల వేళ సూపర్ సిక్స్ లో రెండు ప్రధాన పథకాలకు నిధులను బడ్జెట్ లో కేటాయించారు. ఇప్పుడు ఈ కేటాయింపులు... కేటాయించని ఇతర హామీల పైన మాజీ సీఎం జగన్ నిలదీసే అవకాశం కనిపిస్తోంది. సూపర్ సిక్స్ లో మూడు ప్రధాన హామీలను బడ్జెట్ లో ప్రస్తావన చేయకపోవటం జగన్ కు రాజీయంగా అస్త్రం అందించినట్లేనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

కేటాయింపుల పై : ఇప్పటికే వైసీపీ బడ్జెట్ కేటాయింపుల పైన స్పందించింది. తల్లికి వందనం పథకం కోసం రాష్ట్రం లో ఉన్న 81 లక్షల మంది విద్యార్థుల కు రూ 15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేసేందు కు రూ 12 వేల కోట్లు కావాలని మాజీ మంత్రి బొత్సా విశ్లేషించారు. ఇప్పుడు బడ్జెట్ లో ఈ పథకం కోసం రూ 9400 కోట్లు కేటాయించారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ కోసం రాష్ట్రంలోని దాదాపు 55 లక్షల మంది రైతుల కోసం రూ 12 వేల కోట్లు కావాల్సి ఉండగా..బడ్జెట్ లో రూ 6300 కోట్లు కేటాయించటం పైన ప్రశ్నించారు. ఈ రెండు పథకాలనే బడ్జెట్ లో ప్రస్తావించినా..వాటికీ పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వలేదని బొత్సా విమర్శించారు.

ఆ పథకాలు ఏవీ : ఇక, సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు ఉచిత బస్సు గురించి బడ్జెట్ లో ప్రత్యేకంగా ప్రస్తావన లేదు. అదే విధంగా మహిళలకు ప్రతీ నెలా రూ 1500 గురించి ఊసే లేదు. ఉపాధి కల్పించే వరకూ ప్రతీ నిరుద్యోగికి రూ 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీ గురించి బడ్జెట్ లో పేర్కొనలేదు. ఇక.. ఉద్యోగులకు ఎలాంటి హామీ దక్కలేదు. ఇప్పటికే చంద్రబాబు మేనిఫెస్టో అమలు చేయరని.. పథకాలు అమలు కావంటూ విమర్శిస్తున్న జగన్ కు తాజా బడ్జెట్ లో కేటాయింపులు... ఇవ్వాల్సిన పథకాల పైన ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఉగాది నుంచి జగన్ జిల్లాల పర్యటనలకు సిద్దం అవుతున్నారు. దీంతో, ఇప్పుడు జగన్ రాజకీయంగా ఈ అంశాన్ని ఏ విధంగా మలచుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!

(మొదటి పేజీ తరువాయి)

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో ట్రైనింగ్ ఇవ్వండి..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాష కోర్సులు ప్రవేశపెట్టేందుకు ఆరోగ్యశాఖ మంత్రిత్వ శాఖ అడుగులు వేస్తోంది. విదేశాల్లో ఉద్యోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు పలు విదేశీ భాషల్లో శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 13 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లోని నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. దీంతో ఆయా భాషల బోధకుల లభ్యత, ఇతర మౌలిక వసతులపై అధ్యయనం చేయాలని మంత్రి సత్య కుమార్ అధికారులకు సూచించారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి నర్సింగ్ విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుందని, తద్వారా ఉద్యోగ అవాకాశాలు మెరుగుపడతాయని మంత్రి తెలిపారు.అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థతో నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషా కోర్సులు ప్రవేశపెట్టేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో వివరణాత్మక చర్చలు జరిపి, వారి నుంచి వివరణాత్మక ప్రతిపాదనలు కోరారు. నర్సింగ్ విద్యార్థులు ఆతిథ్య దేశాలకు ఆమోదయోగ్యమైన నైపుణ్యాన్ని పొందడానికి అవసరమైన విదేశీ భాషలను బోధించే వ్యవధి, విదేశీ భాషా సర్టిఫికేట్ ప్రదానం, ఆయా విదేశీ భాషలలో ఉపాధ్యాయుల లభ్యత, విదేశీ భాషలలో శిక్షణను పాఠ్యాంశాల్లో భాగంగా తీసుకోవాలా? లేదా పాఠ్యాంశాలకు సంబంధం లేకుండా వెలుపల తీసుకోవాలా? వంటి ఇతర వివరాలను పరిశీలించాలని ఆయన వైద్య విద్య డైరెక్టర్‌ను ఆదేశించారు.నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషలలో వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, విదేశాలలో ఉపాధి అవకాశాలను పొందడానికి వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి, శిక్షణ ఇవ్వడానికి %ఖ్రా% నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్‌తో కలిసి అనేక విదేశీ భాషా కోర్సులను ప్రవేశపెట్టాలని ఆ శాఖ భావిస్తుంది. అయితే ఎక్కువ మంది నర్సింగ్ విద్యార్థులు జర్మన్, జపనీస్, ఫ్రెంచ్, ఇంగ్లీష్ వంటి భాషలను ఇష్టపడుతున్నట్లు సమాచారం. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 500 కంటే ఎక్కువ నర్సింగ్ కళాశాలల నుంచి 30 వేలకుపైగా శిక్షణ పొందిన నర్సులు బయటకు వస్తున్నారు. విదేశీ భాషల్లో వీరికి అవగాహన ఉంటే విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందే ఛాన్స్ ఉంటుంది. ఈ ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం తాజా ప్రతిపాదనలను తీసుకొచ్చింది.

ఓల్డ్ సిటీలో మెట్రో వద్దు! మెట్రో రైల్ విస్తరణ ఆపాలంటూ హైకోర్టులో పిల్ దాఖలు

హైదరాబాద్ : మెట్రో రైలు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి పనులు కూడా మొదలుపెట్టింది. అయితే తాజాగా హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో మెట్రో పనులు ఆపాలంటూ హైకోర్టులో తాజాగా పిల్(పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్) దాఖలైంది. ఈ ప్రజా ప్రయోజన వాజ్యాన్ని పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు వారాల సమయం కోరింది. ఈ కేసుపై తదుపరి విచారణను ఏప్రిల్ 3కు వాయిదా వేసింది హైకోర్టు. కాగా ఎంజీ బస్ స్టేషన్ నుంచి ఓల్డ్ సిటీలోని చాం ద్రాయణ గుట్ట వరకు మెట్రోని విస్తరించేలా పనులు చేపట్టింది ప్రభుత్వం.ఇప్పటికే మెట్రో విస్తరణలో కీలకమైన భూసేకరణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. 7.5 కిలోమీటర్ల పొడవైన మెట్రోను ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు నిర్మించనున్నారు. ఫేస్-2లో ఇదీ మొదటి కారిడార్ కానుండగా ప్రాజెక్టు కోసం 1100 ఆస్తులను సేకరించేందుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో 800 ఆస్తులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను పలు దఫాలుగా జిల్లా రెవెన్యూ అధికారులు చేపట్టారు. మొదటి దశ ప్రైవేట్ ఆస్తులకు పరిహారాన్ని చెల్లించడం మొదలైంది. అదే సమయంలో కొన్నిచోట్ల కూల్చివేతలు ప్రారంభించారు. ప్రాజెక్టుకు భూములు స్వచ్ఛందంగా ఇచ్చే యజమానులతో సంప్రదింపులు చేస్తూనే, సమస్యాత్మక ఆస్తుల సేకరణపై అధికారులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పనులు ఆపాలంటూ పిల్ దాఖలు కావడం చర్చనీయాంశంగా మారింది.

తిరుమల శ్రీవారి భక్తులకు బిగ్ రిలీఫ్.. కొండపై ఆ సమస్యకు టీటీడీ చెక్

అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ రిలీఫ్ ఇచ్చింది. రానున్న వేసవిలో భక్తుల సౌకర్యార్థం తిరుమలలో చేపట్టాల్సిన సౌకర్యాలపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులతో సమీక్షించారు. భక్తులతో రద్దీని దృష్టిలో ఉంచుకుని మొదటి ఘాట్‌రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవాసదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని అధికారుల్ ఆదేశించారు. అంతేకాదు భక్తులకు అవసరమైన లడ్డూల బఫర్ స్టాక్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినన్ని నిల్వ ఉంచుకోవాలని సూచించారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తిరుమలలో వేసవిలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు

టీటీడీ ఉద్యోగుల వార్షిక ఆటల పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 28 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో క్రీడల ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ పోటీలు మార్చి 17 తేదీ వరకు జరుగనున్నాయి.మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్‌లు, పోటీ షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేయడం జరుగుతుంది. పురుషులకు, మహిళలకు వేరువేరుగా, ప్రత్యేక ప్రతిభావంతులకు, సీనియర్ అధికారులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పోటీలను నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు ఉన్నాయి. పరేడ్ మైదానంతో పాటు రిక్రియేషన్ హాల్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ మైదానం, ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీ హైస్కూల్ మైదానం, ఎస్వీ యూనివర్శిటీ, ఎస్వీ అగ్రికల్చర్, వెటనరీ యూనివర్శిటీ మైదానంలో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. టిటిడి సంక్షేమ విభాగం డిప్యూటీ ఈఓ శ్రీ. ఏ. ఆనంద రాజు క్రీడల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

చిన్నశేష వాహన సేవ

జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన గురువారం ఉదయం శ్రీనివాసుడు శ్రీ పాండురంగస్వామి అలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి రెండో రోజు ఉదయం శ్రీ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్నశేష వాహనాన్ని అధిష్టించారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారి ప్రకృతి. విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తారు.

ఏపీలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు.. దరఖాస్తు చేసుకోండి

అమరావతి : ఏపీ ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనుంది.. ఈ మేరకు దరఖాస్తుల్ని స్వీకరించనుంది. మొత్తం లక్షమందికి ఈ మిషన్లను పంపిణీ చేయనుంది.. అంతేకాదు ఉచితంగా మిషన్లు ఇవ్వడంతో పాటుగా టైలరింగ్‌లో కూడా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు ఈ మిషన్లను ఉచితంగా పంపిణీ చేస్తారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పేద మహిళలకు తీపికబురు చెప్పింది.. వారి ఉపాధి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పేద మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా అందించనుంది.. అలాగే టైలరింగ్‌లో కూడా శిక్షణ ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన దాదాపు లక్ష మంది పేద మహిళలకు కుట్టు మిషన్లను అందిస్తారు.. 2024-25 సంవత్సరానికి సంబంధించి వీటిని పంపిణీ చేస్తారు. అన్ని జిల్లాల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో రెండు రోజుల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. అలాగే 10 రోజుల్లో శిక్షణ కార్యక్రమాలు మొదలు పెడతారు. మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు కాంట్రాక్టర్ ఎంపిక కూడా పూర్తి చేశారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళలతో పాటుగా ఎస్సీ మహిళలకు కూడా ఇలాగే త్వరలో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయాలని ఆలోచన చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని నియోజకవర్గాల్లో దరఖాస్తులు స్వీకరిస్తే లబ్ధిదారులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంది. అందుకే తొలి విడతగా (2024-25కు) 26 జిల్లాల పరిధిలో ఉన్న 60 నియోజకవర్గాల్లో ఈ ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో 60 నియోజకవర్గాలు.. అనంతరం మిగిలిన నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గం నుంచి 2 వేల నుంచి 3 వేల మంది బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల నుంచి అర్హులను గుర్తిస్తారు. ఒకవేళ ఎక్కువ ధరఖాస్తులు వస్తే వాటిని స్ర్క్రూట్నీ చేసి ఆ తర్వాత విడతలో పరిగణలోకి తీసుకుంటారు.2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలైన ఈ పథకంలో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఈసారి ఈ పథకంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టంగా అమలు చేయాలని భావిస్తున్నారు. గతంలో ప్రభుత్వం కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే టైలరింగ్ శిక్షణ ఇచ్చేది. ఇప్పుడు ప్రతి నియోజకవర్గంలో 6 నుంచి 8 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అయితే 40శాతం మేర శిక్షణ కోసం సెంటర్లను గుర్తించి.. ఒక్కో సెంటర్‌లో 30 నుంచి 50మందికి శిక్షణ ఇవ్వనున్నారు. అంతేకాదు శిక్షణ కార్యక్రమంలో కనీసం 70 శాతం హాజరు ఉన్న వారికే ఉచితంగా కుట్టుమిషన్ అందజేస్తారు. ఈ మేరకు మహిళ హాజరు నమోదుకు ప్రత్యేక యాప్‌ను కూడా సిద్ధం చేశారు అధికారులు. మొత్తం మీద పేద మహిళ కోసం ప్రభుత్వం ఉచిత కుట్టుమిషన్లు అందించబోతోంది. మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటుగా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వీలుగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

కొత్త రేషన్ కార్డులు వీరికే, దరఖాస్తులు - మార్గదర్శకాలు..!

అమరావతి : ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో జారీ చేసిన కార్డులే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పెద్ద సంఖ్యలో లబ్దిదారులు కొత్త రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్నారు. జనవరిలోనే కొత్త కార్డులు పంపిణీ చేయాలని భావించినా.. అమలు కాలేదు. దీంతో, ఇప్పుడు కొత్తగా డిజిటల్ రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణ పైనా అధికారికంగా నిర్ణయం వెల్లడించనున్నారు. ఉగాది నుంచి కొత్త కార్డుల ప్రక్రి య ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

కొత్త రేషన్ కార్డులు : ఏపీలో కొత్త రేషన్ కార్డుల కోసం పెద్ద సంఖ్యలో లబ్దిదారులు నిరీక్షిస్తున్నారు. వైసీపీ హయాంలో నే భారీగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయి. కూటమి ప్రభుత్వం ఉగాది నుంచి కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించాలి నిర్ణయించింది. పాత రేషన్ కార్డులు వైసీపీ రంగుల్లో ఉండ టంతో వాటిని రద్దు చేయనున్నారు. కొత్త డిజైన్లతో, రాజముద్రతో పూర్తిగా డిజిటల్ కార్డుల జారీకి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రతిపాదిక కావటంతో పథకాల లబ్దిదారులు కొత్త రేషన్ కార్డుల కోసం ముందుకొస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలకు తాజా బడ్జెట్ లో ప్రభుత్వం నిధులు కేటాయించనుంది. దీంతో, పథకాల్లో లబ్దిదారులుగా ఉండేందుకు కొత్త రేషన్ కార్డుల కోసం డిమాండ్ పెరుగుతోంది.

డిజిటల్ కార్డులు : గత ప్రభుత్వ హయాంలో కొత్త కార్డుల ప్రక్రియ పూర్తి చేయలేదు. కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం దక్కలేదు. దీంతో, మార్పులు.. కొత్తగా పెళ్లైన వారికి కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయాలతో పాటుగా ఏపీ పౌర సరఫరాల శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా డిసెంబర్ 28వ తేదీ వరకూ రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం ఇవ్వనున్నారు. క్రెడిట్ కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో నూతన రేషన్?కార్డులను జారీ చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏపీలో ఇప్పటి వరకూ 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. ఉన్నాయి. కొత్తగా పెళ్లైన వారి నుంచి అందిన అప్లికేషన్?లు సుమారు 70 వేలకు పైగా ఉన్నాయి.

మార్గదర్శకాలపై కసరత్తు : అదే విధంగా కుటుంబ సభ్యుల పేర్లలో మార్పులు, చేర్పులతో కూడా కలిపి 2 లక్షల రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులు అంచనా వేస్తున్నారు. అప్పుడు రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య సుమారు 1.50 కోట్లకు చేరుతుంది. సీఎం చంద్రబాబు ఆమోదం తర్వాత రేషన్ కార్డుల జారీ ప్రక్రియ స్టార్ట్?కానుంది. క్యూఆర్ కోడ్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు పూర్తిగా డిజిటలైజ్ చేయను న్నారు. ఎక్కడ ఉన్నా రేషన్ పొందే విధంగా అవకాశం కల్పిస్తు న్నారు. అర్హతల ఖరారు పైన అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉగాది లోగా మార్గదర్శకాలను ఖరారు చేసి.. దరఖాస్తుల ను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఏపీలో అంచనాలకు మించి..!

అమరావతి : ఏపీలో ఎండ తీవ్రత అంచనాలకు మించి పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే చోటు చేసుకుంటోన్న విద్యుత్ కోతలు దీనికి తోడవుతోన్నాయి. ఫలితంగా ఉక్కపోతకు గురి అవుతున్నారు జనం.ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు పగటి ఉష్ణోగ్రత చుక్కలు చూపిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. నడి వేసవి నాటి వాతావరణాన్ని తలపిస్తోంది. ఫిబ్రవరి తొలి అర్ధభాగంలోనే రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 35 డిగ్రీలుగా నమోదైంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎండ తీవ్రత అధికంగా కనిపించింది.మార్చి మొదటివారంలో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఏప్రిల్- మే నెలల్లో పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉండే అవకాశాలు లేకపోలేదు.పొడి వాతావరణం కారణంగా ఎండ తీవ్రత అధికంగా ఉంటోందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. బంగాళాఖాతం మీదుగా వీస్తోన్న వేడి గాలుల వల్ల పొడి వాతావరణం నెలకొంటోంది. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని, మార్చి మొదటివారంలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరువ కావొచ్చని అంచనావేసింది.వాతావరణ మార్పు ప్రభావం సైతం దీనికి తోడైనట్లు చెబుతున్నారు. అటవీ విస్తీర్ణం ఆందోళనకరంగా తగ్గిపోతోండటం, పట్టణీకరణ శరవేగంగా కొనసాగుతోండటం, గ్రీన్‌హౌస్, వాయు ఉద్గారాలు వంటి అంశాలు.. వేడిగాలుల ప్రభావాన్ని తీవ్రతరం చేస్తోన్నాయంటూ వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తోన్నారు.దీనికి అనుగుణంగా రాయలసీమ జిల్లాల్లో వేడి తీవ్రత రోజురోజుకూ అధికమౌతూ వస్తోంది. అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో నమోదవుతున్న పగటి ఉష్ణోగ్రత 36 డిగ్రీలు పైమాటే. ఆదోని, మంత్రాలయం, పత్తికొండ.. నియోజక వర్గాల్లోని పలు గ్రామాల్లో ఉష్ణోగ్రత అధికంగా ఉంటోంది.

ఏపీ విద్యార్థులకు ఇక తెలంగాణలో నో ఛాన్స్- మార్గదర్శకాలు..!

అమరావతి : ఏపీ విద్యార్థులకు ఇక తెలంగాణ కాలేజీల్లో ఇక పోటీ పడే ఛాన్స్ కోల్పోయారు. తెలంగాణ ప్రభు త్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ఏపీ విద్యార్థుల పైన ప్రభావం పడనుంది. దీని ద్వారా ఇంజనీ రింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల సీట్ల కేటాయింపులో ఏపీ విద్యార్థులు అవకాశం కోల్పోతున్నారు. స్థానికత అంశంపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన సర్కార్, ఆ కమిటీ నివేదిక ఆధా రంగా కోటా కేటాయించినట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

తెలంగాణ నిర్ణయంతో : తెలంగాణ లోని వృత్తి విద్యా కోర్సుల కోసం ఏపీ విద్యార్థులు అవకాశం కోల్పోయినట్లే. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం మేరకు ఇక నుంచి ఏపీ విద్యార్థులు పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో స్థానికత కోటాను సవరి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి 85% సీట్లు తెలంగాణ స్థానిక విద్యార్థులకు రిజర్వ్?డ్?కోటాగా పేర్కొంది. మరో 15 శాతం అన్ రిజర్వ్?డ్?కోటాగా పరిగణించింది.

తాజా మార్పులు : అయితే అన్‌రిజర్వ్‌డ్‌కోటాలోని సీట్లకు తెలంగాణలో కనీసం 10 ఏళ్లు నివసిం చినా, రాష్ట్రంలో పన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, లేదా ఉద్యోగుల భాగ స్వాములు పోటీ పడేందుకు అవకాశం కల్పించింది. స్థానికత అంశంపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన సర్కార్, ఆ కమిటీ నివేదిక ఆధారంగా కోటా కేటాయించినట్టు పేర్కొంది. ఇప్పటి వరకు ఆయా వృత్తి విద్యా కోర్సు?లలో 15% ఏపీ విద్యార్థులు పోటీ పడేవారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం, రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్య సంవత్సరం నుంచి స్థానికత అమలుపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

ఇక నో ఛాన్స్ : మరోవైపు పలు పీజీ, వృత్తి విద్యా కోర్సులకు సంబంధిం చిన నోటిఫికేషన్స్ సైతం విడుదల చేసారు. కాగా, ఆ నోటిఫికేషన్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంలోపే స్థానికత అంశంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ఇప్పుడు ఏపీ విద్యార్థులు తెలంగాణలో పోటీ పడే అవకాశం కోల్పోయారు.

శ్రీశైలం, సాగర్ నీళ్ల కేటాయింపు.. తెలంగాణ, ఏపీకి ఎంతెంతంటే..?

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మధ్య ఉన్న నీటి వివాదాలకు స్పందించి కేఆర్ఎంబీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేసంలో.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి తెలంగాణ, ఏపీకి ఎంతెంత వాటాలు పంపిణీ చేయాలన్న కీలక అంశాలపై కేఆర్ఎంబీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు.. వాటాలు నిర్ణయించింది. నీటి నిల్వలు సరిపోయినంతగా లేవు కాబట్టి.. పొదుపుగా వాడుకోవాలని.. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో వ్యవహరించాలని బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సంబంధించిన నీటి వివాదాలను పరిష్కరించేందుకు కృష్ణా నదీ నిర్వహణ మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి పంపిణీ, వృథా కాకుండా సరైన వినియోగం, తాగునీటి ప్రాధాన్యత వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు రాష్ట్రాలకు తాగునీటి అవసరాలను అత్యంత ప్రాధాన్యతతో చూడాలని కేఆర్ఎంబీ సూచించింది. ప్రజలకు తాగునీరు అందించడమే మొదటి ప్రాధాన్యతగా కేఆర్ఎంబీ పేర్కొంది. రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ వివాదాలు లేకుండా, పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది.నీటిని వ్యవసాయ అవసరాలకు సైతం సమర్థవంతంగా ఉపయోగించాలని కేఆర్ఎంబీ సూచించింది. ప్రస్తుత ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు కీలక దశలో ఉన్న నేపథ్యంలో.. వ్యవసాయ అవసరాలకు నీటిని సరిగ్గా వినియోగించుకోవాలని బోర్డు పేర్కొంది. నీరు వృథా కాకుండా.. తగిన ప్రణాళికతో సాగుకు నీరు అందించాలని సూచించింది. నీటి నిల్వలు పొదుపుగా వినియోగించాలని తెలిపారు. ప్రస్తుత నీటి నిల్వలు గరిష్ఠంగా వేసవి వరకు సరిపడేలా జాగ్రత్తలు తీసుకోవాలని రెండు రాష్ట్రాలను బోర్డు ఆదేశించింది.ఈ సమావేశంలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల ఆధారంగా ఏపీ, తెలంగాణకు పంపిణీ వివరాలను ఖరారు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీకి 7,000 క్యూసెక్కులు, తెలంగాణకు 9,000 క్యూసెక్కుల నీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదే సమయంలో.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఏపీకి 2,200 క్యూసెక్కులను, తెలంగాణకు కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2,400 క్యూసెక్కుల నీరు వినియోగించాలని నిర్ణయించింది.మరోవైపు.. రెండు రాష్ట్రాలు 15 రోజులకు ఒకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకోవాలని బోర్డు ఆదేశించింది. ప్రస్తుత పరిస్థితులను విశ్లేషించి, నీటి అవసరాలను పునఃపరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో కలిపి 70 టీఎంసీ నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని.. వేసవి ముగిసేంతవరకు ఈ నీటిని జాగ్రత్తగా వినియోగించాలని కేఆర్ఎంబీ హెచ్చరించింది. తాగునీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని.. సాగునీటి వినియోగానికి సమర్థవంతమైన ప్రణాళిక రూపొందించాలని రాష్ట్రాలను కోరింది.మరోవైపు.. తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదం పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాలని బోర్డు పేర్కొంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలు చేయాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది. తగినంత నీటి నిల్వలు లేని దృష్ట్యా.. అత్యవసర అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించాలని మరోసారి బోర్డు స్పష్టం చేసింది.

ఏపీలో ఒంటిపూట బడులు: టైమింగ్స్ ఇవే? పేరెంట్స్‌కు బిగ్ రిలీఫ్

అమరావతి : ఏపీలో ఎండ తీవ్రత అంచనాలకు మించి పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే చోటు చేసుకుంటోన్న విద్యుత్ కోతలు దీనికి తోడవుతోన్నాయి. ఫలితంగా ఉక్కపోతకు గురి అవుతున్నారు జనం.

4 డిగ్రీలు అధికంగా..: మార్చి మొదటివారంలో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఏప్రిల్- మే నెలల్లో పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉండే అవకాశాలు లేకపోలేదు.

పొడి వాతావరణం..: పొడి వాతావరణం కారణంగా ఎండ తీవ్రత అధికంగా ఉంటోందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

బంగాళాఖాతం మీదుగా వీస్తోన్న వేడి గాలుల వల్ల పొడి వాతావరణం నెలకొంటోంది. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని, మార్చి మొదటివారంలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరువ కావొచ్చని అంచనావేసింది.

గ్రీన్ హౌస్ ఎఫెక్ట్.. : వాతావరణ మార్పు ప్రభావం సైతం దీనికి తోడైనట్లు చెబుతున్నారు. అటవీ విస్తీర్ణం ఆందోళనకరంగా తగ్గిపోతోండటం, పట్టణీకరణ శరవేగంగా కొనసాగుతోండటం, గ్రీన్‌హౌస్, వాయు ఉద్గారాలు వంటి అంశాలు.. వేడిగాలుల ప్రభావాన్ని తీవ్రతరం చేస్తోన్నాయంటూ వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తోన్నారు.

సీమలో..: దీనికి అనుగుణంగా రాయలసీమ జిల్లాల్లో వేడి తీవ్రత రోజురోజుకూ అధికమౌతూ వస్తోంది. అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో నమోదవుతున్న పగటి ఉష్ణోగ్రత 36 డిగ్రీలు పైమాటే. ఆదోని, మంత్రాలయం, పత్తికొండ.. నియోజకవర్గా ల్లోని పలు గ్రామాల్లో ఉష్ణోగ్రత అధికంగా ఉంటోంది.

రంగంలో దిగిన ప్రభుత్వం.. : ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఒంటిపూట బడులను నిర్వహించడానికి అవసరమైన కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మధ్యహ్నపు ఎండ తీవ్రత గరిష్ఠస్థాయికి చేరుకునే సమయానికి వాళ్లంతా ఇళ్లకు చేరేలా టైమింగ్స్‌ను సవరిస్తుంటారు ఈ సందర్భంగా.

మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ1500 పై అనూహ్య ట్విస్ట్..!

అమరావతి : 2025-26: ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను 3.22 లక్షల కోట్లతో ప్రతి పాదించారు. సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో ఈ బడ్జెట్ లో రెండు అమలు దిశగా కేటాయింపులు చేసారు. రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు, మూల ధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లుగా పేర్కొన్నారు. ఇక.. రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు, ద్రవ్యలోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేసారు. మహిళలకు అమలు చేయాల్సిన రెండు పథకాల పైన మాత్రం బడ్జెట్ లో ప్రస్తావన చేయలేదు.ఏపీ బడ్జెట్ లో సూపర్ సిక్స్ హామీల్లో రెండు అమలు దిశగా ప్రతిపాదన చేసారు. తల్లికి వందనం పథకం అమలు కోసం ఈ ఏడాది రూ .9,407 కోట్లు కేటాయించారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ 15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. మే లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 20 వేలు జమకు నిర్ణయించారు. కేంద్రం పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఇచ్చే రూ 6 వేల ను మినహాయించి మిగిలిన 14 వేలు మూడు విడతల్లో జమ చేయనున్నారు.

ఈ పథకాలు ఎప్పుడు : ఈ బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ పథకం కోసం రూ 6,300 కోట్లు కేటాయించారు. అయితే దాదా పు గా 55 లక్షల మంది రైతులు అర్హులుగా అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ నిధుల కేటాయింపు పైన చర్చ జరుగుతోంది. ఇక.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి ఈ సారి బడ్జెట్ లో ప్రస్తావన చేయలేదు. ఇప్పటికే ఈ నిర్ణయం అమలు కోసం మంత్రుల కమిటీ ని ఏర్పా టు చేసారు. ఈ పథకం అమలు అవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నారు. ఉగాది నుంచి ఈ పథకం అమలు చేస్తామని ప్రభుత్వంలోని మంత్రులు చెబుతూ వచ్చారు. అయితే, ఈ పథకం గురించి ప్రత్యేకంగా ప్రస్తావన చేయకపోవటం తో ఎప్పటి నుంచి అమలు చేస్తారనేది ఇప్పుడు సస్పెన్స్ గా మారుతోంది.

బడ్జెట్ లో లేని ప్రస్తావన : మహిళలకు ఉచిత ప్రయా ణం అమలుతో ఆర్టీసీకి నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. ఇక.. సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతీ మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఈ బడ్జెట్ లో ఈ పథకం అమలు గురించి ఎక్కడా ప్రస్తావన చేయ లేదు. నిరుద్యోగ భృతి హామీ గురించి బడ్జెట్ లో ఊసే లేదు. ఉద్యోగం వచ్చేంత వరకు 'నిరుద్యోగ భృతి' కింద నెలకు రూ 3 వేలు ఇస్తామని గతంలో హామీ ఇచ్చారు. ఇందు కోసం అధికారులు సుమారు నెలకు రూ 2100 కోట్లు అవసరమని అంచనా వేసారు. ఈ బడ్జెట్ లో ఈ నిర్ణయం అమలు దిశగా ఎలాంటి నిర్ణయం లేదని తెలుస్తోంది.

Siddaramaiah Censures Amit Shah's Delimitation Assurance, Calls It 'Unreliable', 'Misleading'

Karnataka Chief Minister Siddaramaiah has strongly criticised Union Home Minister Amit Shah's assurance that southern states will not lose any parliamentary seats due to delimitation, calling his statement "unreliable" and "misleading".The CM suggested that Shah's claim was either based on a "lack of accurate information" or, more concerningly, a "deliberate attempt to undermine" states such as Karnataka, Telangana, Tamil Nadu, Kerala, and Andhra Pradesh.

Siddaramaiah Censures Shah s Remark

Photo Credit: PTI

Siddaramaiah Censures Shah's Remark

Speaking at the party office in Coimbatore yesterday, Shah stated, "I want to reassure the people of South India that Prime Minister Narendra Modi has kept your interest in mind and will make sure that not even one seat is reduced. And whatever increase is there, southern states will get a fair share, there is no reason to doubt this."Previous delimitation exercises used the 1971 census to ensure fairness and to acknowledge the developmental efforts of southern states.Questioning the criteria for the upcoming delimitation process, Siddaramaiah urged the central government to maintain the current status.A statement from the Chief Minister's Office included projections for changes in Lok Sabha seats if based on 2021 or 2031 census data:

Projected Seat Reductions in Southern States:
- Karnataka: 28 to 26
- Andhra Pradesh: 42 to 34
- Kerala: 20 to 12
- Tamil Nadu: 39 to 31

Projected Seat Increases in Northern States:
- Uttar Pradesh: 80 to 91
- Bihar: 40 to 50
- Madhya Pradesh: 29 to 33

Shah's reassurance came amidst a major meeting on delimitation and its implications, convened by Tamil Nadu Chief Minister MK Stalin.Southern states have expressed concerns that a reduction in parliamentary representation would weaken their influence in Parliament while increasing the political weight of northern states.Tamil Nadu Chief Minister and DMK leader MK Stalin argued that his state would be disadvantaged in the delimitation process due to the successful implementation of family planning programmes.Siddaramaiah accused the central government of attempting to use delimitation "as a tool to weaken the political influence of southern states, which have resisted BJP dominance".Discussions are already underway among southern states to form a united front, and a coordinated movement will soon be launched to oppose what they consider an unfair delimitation process.The Delimitation Commission has been formed four times- in 1952, 1963, 1973, and 2002. However, no delimitation took place following the 1981 and 1991 censuses. While delimitation occurred after the 2001 census, it did not result in an increase in the number of seats.In September last year, Union Home Minister Amit Shah stated in the Lok Sabha that the census and delimitation process would be undertaken after the 2024 general election.

Every Individual Must Rise To Defend Our State: Tamil Nadu CM Stalin On Delimitation



Continuing its attack on the Centre on Hindi imposition and the delimitation issue, Tamil Nadu Chief Minister MK Stalin on Friday urged people to "rise" to defend the state in a fight against the delimitation of constituencies and the three-language policy.In a video message, Tamil Nadu CM MK Stalin said, "Today, Tamil Nadu is confronting two critical challenges - the battle for language, which is our lifeline, and the fight against delimitation, which is our right. I earnestly urge you to convey the true essence of our battle to the people. Constituency delimitation directly impacts our state's self-respect, social justice, and welfare schemes for the people. You should take this message to people. Every individual must rise to defend our state,"

Every Individual Must Rise To Defend Our State Tamil Nadu CM Stalin On Delimitation

In the last few days, several states, including Punjab, Telangana and Karnataka, have expressed concerns over the development."We are witnessing voice of solidarity rising from Karnataka, Punjab, Telangana and beyond. Faced with this resistance, the Union Government insists that it is not imposing its will upon us, yet all their actions suggest otherwise. Their three-language policy has already resulted in the withholding of our rightful funds.Likewise, while they claim they will not reduce Tamil Nadu's parliamentary seats, they are unwilling to assure that the representation of other states will not be disproportionately increased. Our demand is clear - do not determine parliamentary constituencies based on population alone...We will never compromise on Tamil Nadu's welfare and future for anyone or anything...Tamil Nadu will resist! Tamil Nadu will prevail!..."Days ago, Union Home Minister Amit Shah claimed that South India will not even lose one seat. "I want to reassure the people of South India that Prime Minister Narendra Modi has kept your interest in mind and will make sure that not even one seat is reduced. And whatever increase is there, southern states will get a fair share, there is no reason to doubt this," the Union Home Minister said in Coimbatore.On Wednesday, Karnataka Chief Minister Siddaramaiah slammed Shah's remarks on delimitation, calling it "not trustworthy" and "aimed at creating confusion in the southern states."

Judge Blocks Donald Trump Administration's Mass Firings Of Federal Workers

A federal judge in San Francisco on Thursday found that the mass firings of probationary employees were likely unlawful, granting temporary relief to a coalition of labor unions and organizations that has sued to stop the Trump administration's massive dismantling of the federal workforce.US District Judge William Alsup ordered the Office of Personnel Management to inform certain federal agencies that it had no authority to order the firings of probationary employees, including at the Department of Defense."OPM does not have any authority whatsoever, under any statute in the history of the universe," to hire or fire any employees but its own, Alsup said. The complaint filed by five labour unions and five nonprofit organizations is among multiple lawsuits pushing back on the administration's efforts to shrink a workforce that Trump has called bloated and sloppy. Thousands of probationary employees have already been fired, and his administration is now aiming at career officials with civil service protection. Lawyers for the government agree that the office has no authority to hire or fire employees in other agencies. But they said the Office of Personnel Management asked agencies to review and determine whether employees on probation were fit for continued employment. They also said that probationary employees are not guaranteed employment and that only the highest performing and mission-critical employees should be hired."I think plaintiffs are conflating a request by OPM with an order by OPM," said Kelsey Helland, an assistant U.S. attorney in court Thursday. Attorneys for the coalition cheered the order, although it does not mean that fired employees will automatically be rehired or that future firings will not occur."What it means in practical effects is the agencies of the federal government should hear the court's warning that that order was unlawful," said Danielle Leonard, an attorney for the coalition, after the hearing. "This ruling by Judge Alsup is an important initial victory for patriotic Americans across this country who were illegally fired from their jobs by an agency that had no authority to do so," said Everett Kelley, national president of the American Federation of Government

Employees.\"These are rank-and-file workers who joined the federal government to make a difference in their communities, only to be suddenly terminated due to this administration's disdain for federal employees and desire to privatize their work." An email seeking comment from the Office of Personnel Management was not immediately returned Thursday. Michelle Lo, an assistant US attorney with the Departme nt of Justice, declined to comm ent.Alsup ordered the personnel office to inform a limited number of federal agencies represented by the five nonprofits that are plaintiffs in the lawsuit, which include veterans, parks, small businesses and defense. He seemed particularly troubled by firings expected at the Department of Defense. He also ordered the acting head of the personnel office, Charles Ezell, to testify in court about the nature of a Feb 13 phone call in which agency heads were told to fire probationary employees. "The agencies could thumb their noses at OPM if they wanted to if it's guidance, but if it's an order, or cast as an order, the agencies may think they have to comply," he said.Probationary employees say they received a template email There are an estimated 200,000 probationary workers - generally employees who have less than a year on the job - across federal agencies. About 15,000 are employed in California, providing services ranging from fire prevention to veterans' care, the complaint says. Elon Musk has led the purge through the newly created Department of Government Efficiency, roiling the workforce with demands including a Saturday email sent through the personnel office ordering workers to list five things they did last week or risk getting fired.The Office of Personnel Management later said that the edict was voluntary, although workers could face similar requests in the future. The plaintiffs said in their complaint that numerous agencies informed workers that the personnel office had ordered the terminations, with an order to use a template e-mail informing workers their firing was for performance reasons. Probati onary employees of the National Scie nce Foundation, for example, were told by the foundation that it had decided to retain its workers but was overruled by the Office of Personnel Management, according to the complaint.Unions have recently struck out with two other federal judges. A judge in Washington, DC, last week denied a motion from unions to temporarily block layoffs because he found their complaint should be heard in federal labour court. Earlier this month, a judge in Massachusetts said unions suing over a deferred resignation offer weren't directly affected and so lacked legal standing to challenge it. Alsup said labour unions likely lack legal standing to sue, but the nonprofit organizations likely have cause because their members will be denied government services resulting from the loss of workers, such as the enjoyment of parks, mental health services for veterans and loans for small businesses.Judge calls probationary employees 'the lifeblood of our government' He was appalled that probationary employees were fired with a mark against them for poor performance. "Probationary employees are the lifeblo od of our government," he said, adding that they are younger employees who work their way up. Alsup, who was appointed by President Bill Clinton, a Democrat, has presided over many high-profile cases and is known for his blunt talk. He oversaw the criminal probation of Pacific Gas & Electric, which he called a " continuing menace to Californ ia." The judge plans to issue a written order. An evidentiary hearing is set for March 13.

How Nara Lokesh Became Shiv Bhakta After CBN's Arrest?

It is established the fact that the man and Nandamuri families went through too much drama when Chandrababu Naidu was arrested by Andhra Pradesh Police in 2023. Incidentally, Lokesh spoke about this incident while addressing the public at the Maha Shivaratri celebration today.Lokesh revealed about his transition where he became a Shiv Bhakta after the arrest of ChandraBabu Naidu, and the subsequent troubles that followed.In my lowest points in life, I have always felt the presence of Lord Shiva. Chandrababu garu's arrest on fabricated charges in 2023 marked a turning point in my life, and my faith in Lord Shiva deepened. I realized that, at times, I need to embody Shiva's spirit, not just Rama's. Lord Shiva's presence, whether in thought or idol, fills me with strength, Lokesh stated.The IT minister went on to reveal about how he even has a lot, Siva idol in his office. "In my office room, an idol of Lord Shiva watches over me, and I commence my day's work with a Puja to him. His presence and blessings always give me a deep strength

and conviction in my actions. Notably, during my 226-day, 3,132-kilometer Yuvagalam padayatra, I felt Lord Shiva's guiding hand at every stage and His blessings helped me successfully complete my endeavour. My Maha Shivaratri greetings to all." He stated.The arrest of Chandra Babu Naidu was surely one of the most traumatic experiences for the Nara family and also Nara Lokesh. As confirmed by himself, he trusted in Lord Shiva during this experience and could gain courage from devotion. This surely is one interesting revelation by the IT minister.

Pune Rape Accused Dattatray Ramdas Gade Arrested

The Pune Crime Branch on Friday arrested Dattatray Ramdas Gade, who is accused of raping a 26-year-old woman inside a bus at Swargate bus station.According to reports, the survivor, a working woman, was waiting for a bus to return to Phaltan, about 100 km from Pune. The accused allegedly deceived her by falsely claiming that her bus was stationed elsewhere.In response to the incident, Maharashtra Transport Minister Pratap Sarnaik has directed an immediate security audit of all bus stations and depots statewide. He has also mandated the removal of all unregistered buses and vehicles seized by transport offices from bus stations by April 15. Pune (Maharashtra) bus rape case | The accused, Dattatray Ramdas Gade, has been detained by a team of Pune Crime Branch from a village in Shirur Tehsil of Pune district. He has now been brought to a Police Station here.Highlighting the increasing number of female passengers, Sarnaik stressed the need for more female security personnel at bus depots. Additionally, he has instructed authorities to fill the vacant Chief Security and Vigilance Officer post in the State Transport Corporation with an Indian Police Service (IPS) officer.The rape incident sparked public outrage, with members of the Sharad Pawar-led NCP-SCP staging a protest at the Swargate bus depot on Thursday. Protesters demanded strict action, including capital punishment for the accused, and called for enhanced safety measures for women at public transport hubs.Meanwhile, Minister Sarnaik has also ordered a departmental inquiry against the Assistant Transport Superintendent and the Bus Depot Manager of Swargate Bus Depot, holding them accountable for the lapses that led to the February 25 incident.

Madhya Pradesh Horror: 5-Year-Old Left With 28 Stitches In Private Parts After Brutal Rape By Minor Neighbour

A five-year-old girl was allegedly raped by her neighbour in Shivpuri, Madhya Pradesh, and left with serious bite marks on her face and private areas, requiring a reported 28 stitches.The young girl is currently fighting for her life in the Intensive Care Unit (ICU) at Kamala Raja Hospital in Gwalior, Madhya Pradesh, as reported by the Times of India.The assault is said to have taken place on February 22 when the girl's 17-and-a-half-year-old neighbour, allegedly drunk at the time, enticed her from the rooftop of her home to a nearby abandoned house.At this deserted location, the teenager reportedly sexually assaulted her and repeatedly smashed her head against a wall, according to the Times of India.The girl was discovered unconscious, but shared the ordeal after gaining consciousness. She said that the accused carried her in his arms and did "terrible things".The victim's family has called for the accused to face severe justice, insisting he should either be hanged or "shot at the crossroads", the report stated. It added that the five-year-old was seen by her younger brother and other children, who also spotted the accused.The suspect allegedly ran off when he heard the children screaming, abandoning the girl in the derelict house. Her parents found her lying in a pool of blood after searching for two hours.Police have arrested the accused, who is being treated as a juvenile offender, the report noted.The incident sparked outrage, leading to a demonstration on Monday when members of the Bharatiya Janata Party (BJP), Congress, and local residents gathered at the Shivpuri Collectorate.The protesters handed over a memorandum to the collector and superintendent of police, urging that the death penalty be imposed on the accused.

"Stricter NDPS Law in Andhra Pradesh to Combat Dr*ug Trafficking"

In an effort to tackle the escalating dr*ug peddling and trafficking issues in Andhra Pradesh, the NDA government has initiated stringent measures, indicating a significant shift in policy from previous administrations. The Telugu Desam Party, now in power, had pledged to address the rampant drug problems that plagued the state during the tenure of the YSR Congress government. Fulfilling this promise, the government has introduced a new regulation under the NDPS law, specifically targeting dr*ug dealers and repeat offenders with stricter penalties.The newly implemented NDPS law mandates a jail term of one year for repeat offenders involved in dr*ug dealing activities. This move represents a determined effort by the government to clamp down on the cycle of arrest and bail that allowed dru*g peddlers to continue their activities with little to no repercussions. Previously, individuals arrested for dr*ug peddling could easily obtain bail and return to their illegal activities, a loophole that the current administration aims to close with its latest legal framework.

Enhanced Legal Measures to Combat Dr*ug Trafficking

Previously, the enforcement against dr*ug trafficking in Andhra Pradesh was criticized for being too lenient, as those apprehended for such crimes were often quickly released. The introduction of the PIT NDPS Act signifies a tougher stance on this issue, ensuring that anyone caught in dr*ug peddling cases will now face a mandatory one-year imprisonment. This stringent action is part of a broader strategy to eradicate the anti-social elements associated with drug trafficking.The efforts of the NDA government have been met with a positive response from the public, as there is a noticeable decrease in dr*ug consumption and procurement in the state since they assumed power. This decline reflects the effectiveness of the new policies and the government's proactive measures in combating dr*ug-related issues. However, the authorities remain vigilant, continuing to enforce strict regulations to further diminish the dr*ug trafficking menace.

Public and Governmental Response to New Dr*ug Policies

The adoption of such rigorous laws underscores the government's commitment to eradicating the dr*ug menace that has long plagued Andhra Pradesh. It is a clear indication that the current administration is taking the concerns raised by the opposition parties seriously and is willing to employ decisive actions to tackle the problem. The initiative to impose harsher penalties on offenders highlights a significant departure from previous practices, aiming to deliver a strong message to those involved in the drug trade.In conclusion, the NDA government's introduction of the new NDPS law represents a pivotal mome nt in Andhra Pradesh's fight against dr*ug trafficking. By targeting repeat offenders with harsher penalties, the state is taking a firm stand against a problem that affects not only the individuals involved but society at large. This approach is a testament to the government's resolve to ensure the safety and well-being of its citizens, showcasing a dedicated effort to clean se the state of illicit dr*ug activities.

Instagram Considers Launching Standalone Reels App to Compete with TikTok

Adam Mosseri, the head of the widely used image-centric social platform Instagram, has hinted at the possibility of introducing a separate application dedicated to Instagram Reels, its popular short-form video segment. This announcement was made to his team, indicating a strategic move by the Meta-owned entity. By potentially launching an exclusive app for Reels, Instagram could be positioning itself to directly compete with TikTok, especially amidst the latter's uncertain situation in the United States.Instagram's Reels are known for their significant role in boosting sales across social media platforms, making them a vital feature for the company. The development of a dedicated Reels app seems to be Meta's strategy to

capitalize on TikTok's current challenges in the U.S. market. Experts believe that Instagram aims to offer a video-scrolling experience similar to TikTok, which could attract users seeking comparable functionalities.In response to inquiries, Meta chose not to comment on the matter, as per Reuters. This silence follows a pattern of Meta's ventures into video-centric applications aimed at encroaching upon the user bases of its competitors. Earlier, in January, Meta announced the creation of Edits, a new video-editing application. This move appeared to target CapCut users, a video-editing software developed by ByteDance, TikTok's parent company.Meta's history of experimenting with video-sharing platforms is notable. In 2018, the company launched Lasso, a standalone video-sharing app designed to rival TikTok. Despite its ambition, Lasso failed to capture a significant audience and was eventually discontinued. This past effort reflects Meta's ongoing interest in dominating the short-video market, with the potential Reels app being its latest attempt to challenge TikTok's dominance.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM



అఫ్ఘాన్ సెమీస్ చేరాలంటే.. ఇలా జరగాల్సిందే!

పాకిస్థాన్‌లో జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఇంగ్లాండ్ ను ఓడించి విజయోత్సాహంలో అఫ్ఘానిస్థాన్.. తాజా మ్యాచ్ లో ఆస్ట్రేలియాను ఓడించి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే అఫ్ఘాన్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లేలా కనిపిస్తున్నాడు.ఇప్పటికే రావల్పిండి వేదికగా ఆడేందుకు సిద్ధమైన ఆసీస్ - దక్షిణాఫ్రికా మ్యాచ్, పాకిస్థాన్ - బంగ్లాదేశ్ మ్యాచ్ వరుణుడు కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయ్యాయి. కనీసం టాస్ కూడా వేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు లాహోర్ వేదికగా జరగనున్న అఫ్ఘాన్ - ఆసీస్ మ్యాచ్ కు కూడా వర్షం ముప్పు ఉంది. వర్షం పడకుండా మ్యాచ్ కొనసాగి ఫలితం వస్తే... గెలిచిన జట్టు నేరుగా సెమీస్ బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. అదే మ్యాచ్ రద్దైతే పరిస్థితి మరోలా ఉంటుంది.

వర్షం పడితే పరిస్థితి ఏంటి

లాహోర్ అఫ్ఘాన్ - ఆసీస్ మ్యాచ్ కు 75 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు 35 శాతం ఛాన్స్ ఉండగా.. రాత్రిపూట భారీ వర్షం పడొచ్చని అంటున్నారు. ఒకవేళ మ్యాచ్ రద్దైతే ఆసీస్ కు కలిసొస్తుంది. ఆ జట్టు సెమీస్ బెర్త్ ఖరారు చేసేసుకుంటుంది. అఫ్గాన్ మూడు పాయింట్లతో టోర్నీ నుంచి వైదొలుగుతుంది.ఇప్పటికే గ్రూప్ బీలో మూడు పాయింట్లతో ఉన్న దక్షిణాఫ్రికా.. ఇంగ్లాండ్‌తో జరగబోయే మ్యాచ్ తో సంబంధం లేకుండా సెమీస్ కు అర్హత సాధిస్తుంది. ఎందుకంటే అఫ్ఘాన్ కన్నా సౌతాఫ్రికా నెట్ రన్‌రేట్ ఎక్కువగా ఉండటమే కారణం. అదే వర్షం పడకుండా తాజా మ్యాచ్ కొనసాగి అఫ్ఘానిస్థాన్ గెలిస్తే.. ఆ జట్టుకే సెమీస్ బెర్త్ కన్ఫామ్ అవుతుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

శతకాల పంట.. రికార్డు సృష్టించిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సీజన్

పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీల వర్షం కురుస్తోంది. టోర్నమెంట్ లో ఇంకా సగం మిగిలి ఉండగానే.. ఒక సీజన్ లో అత్యధిక సెంచరీల రికార్డు ఇప్పటికే బద్ధలైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటివరకు 11 సెంచరీలు నమోదయ్యాయి. పాకిస్థాన్ లోని పిచ్ లు సెంచరీలకు గనులుగా మారాయనడానికి ఇది రుజువుగా ఉంది. గురువారం వరకు టోర్నమెంట్ లో మొత్తం 9 మ్యాచ్ లు జరగాల్సి ఉండగా.. వర్షం అంతరాయం కారణంగా ఏడు మ్యాచ్ లు మాత్రమే ఆడగలిగారు.అంటే ఏడు మ్యాచ్‌ల్లో కేవలం 14 ఇన్నింగ్స్ లలో 11 సెంచరీలు నమోదయ్యాయి. దీని అర్థం ఈ సీజన్ లో దాదాపు ప్రతి 1.2 ఇన్నింగ్స్ లలో ఒక శతకం నమోదవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇదే అత్యధికం. 2017లో ఇంగ్లాండ్ ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీలో ప్రతి 3 ఇన్నింగ్సలలో ఒక సెంచరీ నమోదైంది. ఆ ఏడాదితో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ.

ఒక్క సెంచరీ కూడా చేయని ఆతిథ్య జట్టు

29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్ ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్ కు లభించింది. ఈ నేపథ్యంలో జట్టు నుంచి మంచి ప్రదర్శన వస్తుందని అభిమానులు ఆశించారు. కానీ పాకిస్థాన్ జట్టు నుంచి ఒక్క సెంచరీ కూడా రాలేదు. ఈ టోర్నమెంట్ లో ఒక్క ఆటగాడు కూడా సెంచరీ చేయని ఏకైక దేశంగా పాకిస్థాన్ నిలిచింది. ఈ సెంచరీల రేసులో న్యూజిలాండ్ ముందంజలో ఉంది. కివీస్ జట్టులోని ముగ్గురు ఆటగాళ్లు ఇప్పటివరకు సెంచరీలు సాధించగా.. భారత్, ఇంగ్లాండ్ జట్ల నుంచి ఇద్దరు బ్యాటర్లు సెంచరీలు చేశారు.

ఇదే రికార్డు..

ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ లో అన్ని జట్లు కలిపి చేసిన అత్యధిక సెంచరీలు ఇవే కావడం గమనార్హం. గతంలో 2002, 2017లో 10 శతకాల చొప్పున నమోదయ్యాయి. ఈ రికార్డు ఇప్పుడు బద్ధలైంది. అంతకు ముందు 2006లో 7 సెంచరీలు, 2000,2009లో 5 శతకాలు, 1998, 2004లో 4 సెంచరీలు, 2013లో 2 సెంచరీలు నమోదయ్యాయి.ఒక సీజన్‌లో అన్ని జట్లు కలిపి చేసిన అత్యధిక శతకాలు ఇవే. గతంలో 2002, 2017లో 10 సెంచరీల చొప్పున నమోదయ్యాయి. ఈ రికార్డు ఇప్పుడు బద్దలైంది. అంతకుముందు 2006లో 7, 2000, 2009లో 6, 1998, 2004లో 4, 2013లో 3 సెంచరీలు నమోదయ్యాయి.

150 పరుగుల స్కోరు రెండు సార్లు దాటారు..

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో సెంచరీలో కాదు రెండు సార్లు 150 పరుగులు కూడా చేశారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఇంగ్లీష్ బ్యాటర్ బెన్ డకెట్ 165 పరుగులు చేశాడు. ఈ టోర్నమెంట్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే. ఈ రికార్డు నాలుగు రోజులు మాత్రమే కొనసాగింది. ఇంగ్లాండ్ పై జరిగిన మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన ఇబ్రహీం జద్రాన్ ఈ రికార్డును బద్ధలు కొట్టాడు. బుధవారం జద్రాన్ 146 బంతుల్లో 177 పరుగులు చేశాడు.

ఇప్పటివరకు సెంచరీ వీరులు వీరే..

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ లో విల్ యంగ్(న్యూజిలాండ్), టామ్ లాథమ్(న్యూజిలాండ్), తౌహిద్ హృదయ్(బంగ్లాదేశ్), శుభ్‌మన్ గిల్(భారత్), ర్యాన్ రికెల్టన్(దక్షిణాఫ్రికా), బెన్ డకెట్(ఇంగ్లాండ్), జోష్ ఇంగ్లిస్(ఆస్ట్రేలియా), విరాట్ కోహ్లీ(భారత్), రచిన్ రవీంద్ర(న్యూజిలాండ్), ఇబ్రహీం జాద్రాన్(ఆఫ్ఘనిస్థాన్) శతకాలు సాధించారు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో మొత్తం స్ట్రైక్ రేట్ 90ం(91.58)గా ఉండటం ఇదే మొదటిసారి. ఇంగ్లాండ్ లో జరిగిన 2017 ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో 87.95 స్ట్రైక్ రేట్ తో పరుగులు సాధించారు. టోర్నమెంట్ లో బ్యాటింగ్ సగటు కూడా గత టోర్నమెంట్లతో పోలిస్తే అత్యుత్తమంగా ఉంది. బ్యాటర్లు 35.93 బ్యాటింగ్ సగటుతో పరుగులు చేస్తున్నారు. ఇదే అత్యధికం కావడం గమనార్హం. 2017లో రెండో అత్యుత్తమ బ్యాటింగ్ సగటు 35.73గా ఉంది.

వచ్చే వారాన్ని కబ్జా చేసేసిన డబ్బింగ్ సినిమాలు

టాలీవుడ్ లోకి ఎన్నో డబ్బింగ్ సినిమాలు రిలీజవుతున్నప్పటికీ వాటిలో కొన్ని మాత్రమే మంచి సినిమాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. తమిళ స్టార్ హీరో అజిత్ నుంచి వచ్చిన పట్టుదల సినిమా ఆడియన్స్ ను అలరించడంలో ఫెయిల్ అయినప్పటికీ రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్, మార్కో సినిమాలు మాత్రం హిట్లుగా నిలిచాయి.దానికంటే ముందు అమరన్ భారీ బ్లాక్ బస్టర్ కాగా, ఎన్నో అంచనాలతో వచ్చిన కంగువ డిజాస్టర్ గా నిలిచింది. ఇక ఈ వారం ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్ధం సినిమా రిలీజవుతుండగా, దానికి పోటీగా అఘాతియా అనే డబ్బింగ్ సినిమా కూడా రిలీజవుతుంది. ఈ తర్వాతి వారాన్ని పూర్తిగా డబ్బింగ్ సినిమాలే ఆక్యుపై చేశాయి.వచ్చే వారం అంటే మార్చి 7న తెలుగులో మూడు వేరు వేరు భాషల నుంచి మూడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. అందులో ఒకటి బాలీవుడ్ లో భారీ బ్లాక్ బస్టర్ గా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న ఛావా మూవీ. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాకు ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు.ఛావాను నార్త్ ఆడియన్స్ ఆదరించినట్టు తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారో లేదో చూడాలి. ఆడియన్స్ కనెక్ట్ అయితే టాలీవుడ్ లో కూడా ఛావా బ్లాక్ బస్టర్ అవడం ఖాయం. ఇక తమిళ భాష నుంచి జీవీప్రకాష్ కుమార్ నటించిన ఫాంటసీ హారర్ మూవీ కింగ్‌స్టన్ రిలీజ్ కానుంది. కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జీవీ ప్రకాష్ సరసన దివ్య భారతి హీరోయిన్ గా నటించింది.వీటితో పాటూ మల్లూవుడ్ లో మంచి కలెక్షన్లు అందుకుంటున్న ఆఫీసర్ ఆన్ డ్యూటీ మూవీ కూడా మార్చి 7నే ప్రేక్షకుల ముందుకు రానుంది. కుంచాకో బోబన్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ కు జిత్తు అష్రఫ్ దర్శకత్వం వహించాడు. మూడు డిఫరెంట్ జానర్లలో మూడు వేర్వేరు భాషల నుంచి వచ్చిన సినిమాల్లో ఏ సినిమా తెలుగులో సక్సెస్ అవుతుందో చూడాలి.

ప్రదీప్ రంగనాథన్.. నెక్స్ట్ రెండు కొంచెం కష్టమే?

ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ సాధించి, కోలీవుడ్‌లో తన స్థానాన్ని మరింత బలపర్చుకున్నాడు. ఫిబ్రవరి 21న విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లు రాబట్టడంతో పాటు తమిళ, తెలుగు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన పొందింది. దీంతో ఆయన తదుపరి ప్రాజెక్టులపై అంచనాలు పెరిగాయి. దీంతో కంటెంట్ అంతకుమించి అనేలా ఉంటేనే ఆడియెన్స్ మళ్లీ యాక్సెప్ట్ చేసే అవకాశం ఉంటుంది. వరుసగా బాక్సాఫీస్ వద్ద రెండు హిట్స్ అందుకున్న ప్రదీప్, మరికొన్ని ప్రాజెక్ట్‌లతో తన మార్కెట్‌ను విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాడు.ప్రస్తుతం ప్రదీప్ రంగనాథన్ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉన్నాడు. అయితే వాటితో సక్సెస్ కొట్టడం అంత ఈజీ కాదు. లవ్ ఇన్సూరెన్స్ కంపనీ అనే సినిమా షూటింగ్ దాదాపు 70% పూర్తయిందని సమాచారం. ఈ చిత్రానికి నయన్ భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా, 2024 సమ్మర్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. గత కొంతకాలంగా విగ్నేష్ కు సరైన విజయాలు లేవు. అతనికి కూడా ఈ సినిమా హిట్టవ్వడం చాలా ముఖ్యం.ఇదే సమయంలో ప్రదీప్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాకు సుధ కొంగర శిష్యుడు కీర్తీశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ డైరెక్టర్ కు ఇది మొదటి సినిమా కావడంతో ప్రమోషన్ కంటెంట్ తోనే ఇంపాక్ట్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఎక్కువుంది. మొదటి రెండు సినిమాలు మొదట్లోనే డిఫరెంట్ కంటెంట్ తో ఆడియెన్స్ ను థియేటర్స్ కు రప్పించాయి. ఇక ప్రమోషన్ లో ప్రదీప్ తీసుకున్న జాగ్రత్తలు కూడా వర్కౌట్ అయ్యాయి.అయితే కీర్తీశ్వరన్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కనుంది కాబట్టి తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ అవ్వడం గ్యారెంటీ. రాబోయే రెండు సినిమాలు అతనికి తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా స్ట్రాంగ్ గా నిలబెట్టే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో కోలీవుడ్‌లో కొత్త తరహా సినిమాలతో, విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ప్రదీప్ రంగనాథన్ ప్రత్యేకతగా మారింది. లవ్ టుడే సినిమాతో ఘన విజయం సాధించిన తర్వాత డ్రాగన్ సినిమాతో అదే స్థాయిలో ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు.కేవలం నటుడిగానే కాకుండా, కథల ఎంపికలో స్మార్ట్ డెసిషన్స్ తీసుకుంటున్నాడు. ముఖ్యంగా వేరే దర్శకులతో కలిసి పని చేస్తూ, విభిన్నమైన పాత్రలను ఎంచుకోవడం గమనార్హం. ఇక రాబోయే రెండు కొత్త ప్రాజెక్ట్‌లపై ఈజీగా అంచనాలు పెరగడం గ్యారెంటీ. కాబట్టి అతనికి కంటిన్యూగా అదే రేంజ్ లో హిట్ కొట్టడం అంత ఈజీ కాదు. లవ్ ఇన్సూరెన్స్ కంపనీ సినిమా రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుండగా, కీర్తీశ్వరన్ దర్శకత్వంలో రూపొందనున్న కొత్త సినిమా డిఫరెంట్ యూనిక్ పాయింట్ తో రానున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రెండు సినిమాలు వరుస విజయాలను అందుకుంటే, ప్రదీప్ రంగనాథన్ కోలీవుడ్ టైర్-2 హీరోలలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశముంది.

తమన్ గొప్ప ముందు చూపు..!

సినిమా ఇండస్ట్రీలో దర్శకులు కావాలని వచ్చిన వారు హీరోలుగా, హీరోలు కావాలని వచ్చిన వారు దర్శకులుగా, సినిమాటోగ్రఫర్‌గా వచ్చిన వారు దర్శకులుగా ఇలా ఒక రంగంపై ఆసక్తితో వచ్చిన వారు మరో రంగంలో సెటిల్ అయిన వారు ఉంటారు. కెరీర్ ఆరంభంలో ఏదో ఒకటి అనుకుని ఒప్పుకున్న వారు కొన్ని కారణాల వల్ల అదే రంగంలో సెటిల్ కావాల్సి వస్తుంది. అయితే కొద్ది మంది మాత్రమే తాము కావాలి అనుకున్న అవకాశం వచ్చే వరకు వెయిట్ చేస్తారు. మధ్యలో ఇబ్బందులు వచ్చినా, ఇతర ఆఫర్లు వచ్చినా పట్టించుకోకుండా తమ గోల్ కోసం ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అందులో తమన్ ఒకడు అనడంలో సందేహం లేదు.చిన్న వయసులోనే తమన్ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టాడు. మ్యూజిక్ డైరెక్టర్‌గా సినిమాలు చేయాలని తమన్ మొదటి నుంచి కోరుకున్నాడట. అనుకున్నట్లుగానే మెల్ల మెల్లగా సంగీత దర్శకుడిగా మారేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు. అయితే మధ్యలో శంకర్ దర్శకత్వంలో బాయ్స్ సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. శంకర్ బాయ్స్ సినిమా కోసం నటీనటులను ఎంపిక చేస్తున్న సమయంలో సహాయ దర్శకుడిగా చేస్తున్న సిద్దార్థ్, మ్యూజిక్ టీం లో ఉన్న తమన్‌లు ఆయన దృష్టిని ఆకర్షించారు. సిద్దార్థ్, తమన్‌లు అప్పటి వరకు నటనపై పెద్దగా ఆసక్తి లేదు. కానీ శంకర్ అడగడంతో నో చెప్పలేక పోయారు.బాయ్స్ సినిమా సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో సిద్దార్థ్ పెద్ద హీరోగా మారాడు. తమన్ కి సైతం పెద్ద హీరోల సినిమాల్లో నటించే ఆఫర్లు వచ్చాయట. 7/జీ బృందావన్ కాలనీ సినిమాలో కీలక పాత్రకు గాను సంప్రదించారట. అంతే కాకుండా విజయ్, సూర్య ఇంకా చాలా మంది పెద్ద హీరోల సినిమాల్లోనూ నటించే అవకాశాలు వచ్చాయట. కానీ తమన్ వాటన్నింటికి నో చెప్పాడట. ఆ విషయం తెలిసిన దర్శకుడు శంకర్ ఒకసారి తమన్‌ను పిలిచి బాయ్స్‌తో మంచి క్రేజ్ వస్తే ఎందుకు సినిమాల్లో నటించడం లేదు అని తిట్టాడట. 25 ఏళ్ల వయసుకు సంగీత దర్శకుడిగా సినిమాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న తాను నటిస్తే ఆ లక్ష్యంను చేరలేను అనుకున్నాడట. అందుకే పెద్ద ఆఫర్లు వచ్చినా తిరస్కరించినట్లు తమన్ ఇటీవల ఒక కార్యక్రమంలో చెప్పుకొచ్చాడు.ఆ సమయంలో తమన్ వస్తున్న ఆఫర్లకు టెంప్ట్ అయి నటనలో బిజీ అయితే కచ్చితంగా ఈ స్థాయిలో సంగీత దర్శకుడిగా గుర్తింపు దక్కించుకునే వాడు కాదు. ప్రస్తుతం టాలీవుడ్, కోలీవుడ్‌లో టాప్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వరుస సినిమాలు చేస్తున్న తమన్ మరో వైపు బాలీవుడ్‌లోనూ పలు సినిమాలకు వర్క్ చేశాడు. ప్రస్తుతం టాలీవుడ్, కోలీవుడ్‌లో పలు క్రేజీ ప్రాజెక్ట్‌లకు తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా అత్యధిక పారితోషికం అందుకుంటున్న వారిలో ఒకడిగా తమన్ నిలిచాడు. తమన్ ముందు చూపు వల్లే ఇది సాధ్యం అయింది. ఒక టార్గెట్ పెట్టుకుంటే దాన్ని సాధించేందుకు కష్టపడితే కచ్చితంగా ఫలితం దక్కుతుందని తమన్ ని చూస్తే అర్థం అవుతుంది. ఎంతో మందికి తమన్ ఆదర్శం అంటూ ఆయన అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM